ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 31.07.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. 'ప్రధాన మంత్రి సూర్య సరోవర్ యోజన', 'సముద్ర మంథన్'తో పాటు పీఎం కిసాన్ పథకం కొనసాగింపుకు కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది.

2. ఐక్యరాజ్యసమితి ద్వారా అంతర్జాతీయ శాంతి, భద్రతలను బలోపేతం చేయడంలో భారత్- నిరంతరం మద్దతునిస్తోందని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ చెప్పారు.

3 . గ్లాస్గోలో జరుగుతున్న 2026 కామన్వెల్త్ గేమ్స్‌లో భారత బాక్సర్ ప్రీతి పవార్- మహిళల 54 కేజీల విభాగంలో ఫైనల్స్‌లోకి ప్రవేశించారు.

4 . గుజరాత్, మధ్య మహారాష్ట్రలలో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంటూ.. భారత వాతావరణ శాఖ 'రెడ్ అలర్ట్' జారీ చేసింది.

---

## CABINET- PM- SSY

నీటిపై తేలియాడే సౌర విద్యుత్ ప్రాజెక్టుల అభివృద్ధి కోసం 'ప్రధాన మంత్రి సూర్య సరోవర్ యోజన'కు కేంద్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన కేంద్ర మంత్రిమండలి సమావేశం అనంతరం సమాచార , ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాతో మాట్లాడుతూ... 5 వేల 70 కోట్ల రూపాయల వ్యయంతో ఈ పథకానికి ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. కనీసం రెండు గంటల నిల్వ సామర్థ్యంతో ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్‌ను కలిగి ఉండేలా... 5 వేల మెగావాట్ల సామర్థ్యమున్న నీటిపై తేలియాడే సౌరవిద్యుత్ ప్రాజెక్టుల అభివృద్ధి కి సంబంధించినది ఈ పథకమని చెప్పారు. దీనికోసం అదనంగా ఎలాంటి భూసేకరణ

అవసరం లేదని , ప్రస్తుతం ఉన్న జలాశయాలు , కాలువలు, పారిశ్రామిక చెరువులను ఉత్పాదక ప్రయోజనాల కోసం ఉపయోగించుకునే అవకాశం ఉందని వైష్ణవ్ పేర్కొన్నారు. ఈ పథకం ఐదేళ్ల పాటు అమలులో ఉంటుంది.

**( బైట్ - అశ్విని వైష్ణవ్ )**

84 వేల 84 కోట్ల రూపాయల ఆమోదిత వ్యయంతో జాతీయ సముద్రతీర అన్వేషణ పథకం - 'సముద్ర మంథన్'కు కేంద్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది. 2030-31 ఆర్థిక సంవత్సరం వరకు ఈ పథకాన్ని కొనసాగిస్తారని వైష్ణవ్ తెలిపారు. అలాగే, పీఎం కిసాన్ పథకాన్ని 2031 వరకు కొనసాగించాలని కూడా మంత్రి వర్గం నిర్ణయించింది. ఈ ఐదేళ్ల కాలానికి గాను ఈ పథకం కోసం 3.15 లక్షల కోట్ల రూపాయలు కేటాయించారు. రైతుల శ్రేయస్సే దేశ శ్రేయస్సుకు పునాది అనే ప్రభుత్వ నిబద్ధతను ఈ ఆమోదం పునరుద్ఘాటిస్తుందని వైష్ణవ్ పేర్కొన్నారు. ఇప్పటివరకు 23 విడతల ద్వారా 4.47 లక్షల కోట్ల రూపాయల కుపైగా మొత్తాన్ని అర్హులైన రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా బదిలీ చేసినట్లు వైష్ణవ్ తెలియజేశారు. పీఎం-కిసాన్ పథకం కింద అందుతున్న ఈ సహాయం రైతులు విత్తనాలు , ఎరువులు, నీటి పారుదల, వ్యవసాయ యంత్రాలు, ఇతర వ్యవసాయ అవసరాల కోసం సకాలంలో పెట్టుబడులు పెట్టుకోవడానికి దోహదపడిందని ఆయన చెప్పారు.

NSD

**LS-JAISHANKAR** ఐక్యరాజ్యసమితి ద్వారా అంతర్జాతీయ శాంతి , భద్రతలను బలోపేతం చేయడంలో భారత్ నిరంతరం మద్దతునిస్తోందని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఈరోజు లోకసభలో చెప్పారు. ఐక్యరాజ్యసమితి శాంతిభద్రతల పరిరక్షణ దళాలకు భారత్ విశేష సహకారం అందిస్తోందని , ఇప్పటివరకు 50కి పైగా మిషన్లలో దాదాపు 3 లక్షల మంది భారతీయ శాంతిభద్రతల సిబ్బంది సేవలందించారని పేర్కొన్నారు. ప్రస్తుతం 9 క్రియాశీల మిషన్లలో 4 వేల 200 మంది భారత జవాన్లు పనిచేస్తున్నారని అన్నారు. భారత్ ఇప్పటివరకు

8 సార్లు యూఎన్ భద్రతా మండలిలో తాత్కాలిక సభ్య దేశంగా పనిచేసిందని , 2028-29 కాలానికి గాను తదుపరి అభ్యర్థిత్వాన్ని అధికారికంగా ప్రకటించిందని చెప్పారు. ఉక్రెయిన్ , పశ్చిమాసియా సంక్షోభాల పరిష్కారానికి చర్చలు , దౌత్యమే సరైన మార్గాలని స్పష్టం చేస్తూ ఆయన.. ఉగ్రవాదంపై భారత్ 'జీరో టాలరెన్స్' విధానాన్ని అవలంబిస్తోందని పేర్కొన్నారు.

NSD

**AYUSH-MOU**: ఆయుష్ రంగంలో కృత్రిమ మేధస్సు ఆధారిత ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి ఆయుష్ మంత్రిత్వ శాఖ, ఇండియా ఏఐ ఒక అవగాహన ఒప్పందంపై సంతకం చేశాయి. సాంప్రదాయ వైద్యంలో పరిశోధనలు, డిజిటల్ ఆరోగ్యం, సామర్థ్య పెంపుదల ఆవిష్కరణలను బలోపేతం చేయడానికి ఉద్భవిస్తున్న సాంకేతికతలను ఉపయోగించుకోవడం ఈ ఒప్పందం యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయుష్ మంత్రిత్వ శాఖ తెలిపింది. పరిశోధనలు, మూలికా మొక్కలు ఔషధ పరిపాలనతో సహా కీలకమైన ఆయుష్ రంగాలలో కృత్రిమ మేధస్సు వినియోగాన్ని ఈ భాగస్వామ్యం వేగవంతం చేస్తుందని, అలాగే సాంకేతికతతో కూడిన భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న ఆయుష్ ఆవరణ వ్యవస్థను ప్రోత్సహిస్తుందని పేర్కొంది.

NSD

**PM-AP KARNATAKA VISIT**:

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు ఆంధ్రప్రదేశ్ కర్ణాటకలో రోజు పర్యటించనున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో, భోగపురంలో అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ విధానంలో ఐదు వేల ఆరు వందల కోట్ల రూపాయలకు పైగా వ్యయంతో అభివృద్ధి చేయబడిన ఈ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం సంవత్సరానికి 6 మిలియన్ల మంది ప్రయాణీకులను నిర్వహించడానికి రూపకల్పన చేయబడింది. ఈ విమానాశ్రయం ఈ ప్రాంతంలో విమాన కనెక్టివిటీని బలోపేతం చేస్తూ, ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటకం, వాణిజ్యం, పెట్టుబడులు ఉపాధి కల్పనకు గణనీయమైన

ఊపునిస్తుందని భావిస్తున్నారు. విశాఖపట్నంలో నాలుగు వందల అరవై కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడితో అభివృద్ధి చేస్తున్న ఏఎస్ఐపీ సెమీకండక్టర్ ప్రాజెక్టుకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేస్తారు. ఆంధ్రప్రదేశ్ పర్యటన ముగిసిన తర్వాత, ప్రధానమంత్రి కర్ణాటకలో అనేక అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభిస్తారు.

NSD

**HYDERABAD CYBER CRIME META**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా ఫేస్‌బుక్ , ఇన్‌స్టాగ్రామ్‌లలో అభ్యంతరకరమైన , మార్ఫింగ్ చేసిన కంటెంట్‌ను వైరల్ చేసినందుకు గాను హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు మెటా ఇండియా అధికారులు , పలు సామాజిక మాధ్యమ ఖాతాదారులపై FIR నమోదు చేశారు. బిజెపి సోషల్ మీడియా విభాగం ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఈ కేసు నమోదైందని , ప్రస్తుతం దీనిపై దర్యాప్తు జరుగుతోందని సైబర్ క్రైమ్ డిసిపి అరవింద్ బాబు తెలిపారు. ఈ విషయమై తెలంగాణ బీజేపీ అధికార ప్రతినిధి ఎన్.వి.సుభాష్ ఆకాశవాణితో మాట్లాడుతూ.. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ బీజేపీ ముఖ్య అధికార ప్రతినిధి ఎన్.వి సుభాష్ డిమాండ్ చేశారు. భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ పేరుతో దూషణలు , వ్యక్తిత్వ హననాన్ని సమర్థించలేమని అన్నారు. చట్టానికి వ్యక్తులు , రాజకీయ పార్టీలు, డిజిటల్ వేదికలు ఎవరూ అతీతులు కాదని స్పష్టం చేశారు. సోషల్ మీడియా వేదికలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన కోరారు.

**NSD**

**CWG - BOXING**

గ్లాస్గోలో జరుగుతున్న 2026 కామన్వెల్త్ గేమ్స్ లో భారత బాక్సర్ ప్రీతి పవార్ మహిళల 54 కేజీల విభాగంలో ఫైనల్స్ లోకి ప్రవేశించారు. ఈరోజు జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో జాంబియాకు చెందిన క్యాథరిన్ మ్వాపేపై 5-0 పాయింట్ల తేడా తో ప్రీతి ఘన విజయం సాధించారు. రేపు జరగబోయే ఫైనల్‌లో ఆమె కెనడాకు చెందిన స్కార్లెట్ డెల్గాడోతో

తలపడతారు. 2026 కామన్వెల్త్ గేమ్స్ లో భారతదేశం ఇప్పటివరకు మూడు స్వర్ణాలు , తొమ్మిది రజతాలు, ఐదు కాంస్యాలతో కలిపి మొత్తం 17 పతకాలను గెలుచుకుంది.

**NSD**

IMD

గుజరాత్, మధ్య మహారాష్ట్రలలో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తా యని పేర్కొంటూ.. భారత వాతావరణ శాఖ 'రెడ్ అలర్ట్' జారీ చేసింది. అరుణాచల్ ప్రదేశ్ , తూర్పు రాజస్థాన్, కర్ణాటక, కేరళ, మాహె, పంజాబ్, పశ్చిమ మధ్యప్రదేశ్ పరిధిలోని పలు ప్రాంతాలలో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. అలాగే పశ్చిమ బెంగాల్ , సిక్కిం, బీహార్, ఒడిశా రాష్ట్రాల్లో రాబోయే మూడు నుండి నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ పేర్కొంది. రాబోయే రెండు నుండి మూడు రోజుల్లో ఈశాన్య భారతం , పంజాబ్, కొంకణ్, గోవా, ఒడిశా, తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలోని కొన్ని ప్రాంతాల్లో కూడా ఇటువంటి వాతావరణ పరిస్థితులే ఉంటాయని తెలిపింది. అండమాన్ నికోబార్ దీవులు , ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, జార్ఖండ్, లక్షద్వీప్, తెలంగాణ, విదర్భ , పశ్చిమ మధ్యప్రదేశ్‌లలో ఈరోజు ఈదురు గాలులు , మెరుపులతో కూడిన ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈశాన్య భారతదేశం , ఛత్తీస్‌గఢ్, గుజరాత్, ఉత్తరాఖండ్‌లోని కొన్ని ప్రాంతాలలో కూడా ఇటువంటి పరిస్థితులు ఉంటాయని భావిస్తున్నారు.

**NSD**

**BHUVNESH DP-I 31-07-2026**
**PM-AP KARNATAKA VISIT**

Prime Minister Narendra Modi will be on a day visit to Andhra Pradesh and Karnataka tomorrow. In Andhra Pradesh, the Prime Minister will inaugurate the Alluri Sitarama Raju International Airport at Bhogapuram, Andhra Pradesh. Developed under the Public-Private

Partnership mode at a cost of over **five thousand six hundred crore rupees**, the Greenfield airport has been designed to handle 6 million passengers annually. The airport is expected to provide a significant boost to tourism, trade, investment and employment generation in Andhra Pradesh while strengthening air connectivity in the region. The Prime Minister will lay the foundation stone of the ASIP Semiconductor Project at Visakhapatnam, being developed with an investment of over **four hundred sixty crore rupees**. It is Andhra Pradesh's first semiconductor manufacturing facility approved under the India Semiconductor Mission. The facility will manufacture around 96 million semiconductor chips annually and create high-skilled employment opportunities, while also fostering a robust ancillary ecosystem to support semiconductor manufacturing. Mr Modi will also lay the foundation stone for the Transmission System for Integration of Kurnool-IV Renewable Energy Zone - Phase-I 4.5 Gigawatt, being implemented by powergrid through a Special Purpose Vehicle, with an investment of about **Five thousand five hundred fifty crore rupees.**

Prime Minister will inaugurate the Transmission System for Kurnool Wind Energy Zone and Solar Energy Zone (Andhra Pradesh) - Part A and Part B, implemented at a cost of **around three thousand five hundred fifty crore rupees.** He will also inaugurate Transmission Scheme for Solar Energy Zone in Ananthapuram two thousand 500 Megawatt and Kurnool 1 thousand Megawatt, implemented by Powergrid at a cost of over **eight hundred crore rupees.** These transmission projects will enable the evacuation of power generated from the renewable energy zones in Kurnool and Ananthapuram and the transmission of power to beneficiaries across the country through the National Grid. After concluding his visit to Andhra Pradesh, Prime Minister will reach Mysuru, Karnataka, where he will inaugurate the Swami Vivekananda Cultural Youth Centre - Viveka Smaraka. He will also address the gathering on the occasion. The Viveka Smaraka commemorates Swami Vivekananda's historic visit to Mysuru in November 1892 during his journey across India. Established at the historic Niranjana Math, the Viveka Smaraka is spread across a built-up area of over 81 thousand square feet and comprises a main building and an annex block. It houses a 4-D Experience Centre, an exhibition hall, an amphitheatre with a seating capacity of around 700 people, classrooms, conference rooms, a library, a reading room, a meditation and yoga hall,

and a book stall. The centre also includes dedicated facilities for students preparing for competitive examinations.

**SAKLEN/1042HRS**

**BHUVNESH DP-I 31-07-2026**
**AYUSH-MOU**

The Ministry of Ayush and IndiaAI signed a Memorandum of Understanding (MoU) to promote Artificial Intelligence-driven innovation across the Ayush sector. The Ministry of Ayush said that the MoU aims to harness emerging technologies to strengthen research, digital health, capacity building and innovation in traditional medicine. It added, the partnership will accelerate the adoption of Artificial Intelligence across key Ayush domains, including research, medicinal plants and drug administration, while fostering a technology-enabled and future-ready Ayush ecosystem. Under the partnership, the Ministry will onboard the AIKosh platform to share eligible health research artefacts, including datasets, metadata, AI models, toolkits and relevant use cases. The Ministry said that the collaboration will support advanced AI research, strengthen digital innovation in healthcare and contribute to building an evidence-driven and globally competitive Ayush ecosystem.

**NISHA/SAKLEN/1106HRS**

**TRIPTI EP-1 31/07/2026**

**CABINET- PM- SSY**

The Union Cabinet has approved the Pradhan Mantri Surya Sarovar Yojana (PM-SSY) for development of floating solar photovoltaic projects with Energy Storage Systems. Addressing media in New Delhi after the Union Cabinet meeting today, Information and Broadcasting Minister Ashwini Vaishnaw said that the scheme has been approved with a total outlay of 5 thousand and 70 crore rupees. He said, the scheme envisages the development of five thousand Mega Watt of Floating Solar Photovoltaic projects with co-located Energy Storage Systems having a minimum storage capacity of two hours totalling ten thousand MWh. Mr Vaishnaw said that for this no additional land acquisition is required and it will create an opportunity for productive use of existing reservoirs, canals and

industrial ponds. The duration of the scheme will of five years.
( Byte- Ashwini Vaishnaw )

<><> Anupam/ PH/ Anand 1638

**TRIPTI EP-I 31-07-2026**

**CABINET- SAMUDRA MANTHAN**

The Union Cabinet has given its nod to the National Offshore Exploration Scheme- Samudra Manthan, with an approved outlay of 84 thousand and 84 crore rupees for implementation up to Fiancial year 2030-31. Addressing media in New Delhi, InfoRmation and Broadcasting Minister Ashwini Vaishnaw said, the Scheme encompasses a comprehensive set of interventions across the offshore exploration value chain.

<><> Anupam/ Anand 1658

**TRIPTI EP-II 31-07-2026**

**CWG - BOXING**

Indian boxer Preeti Pawar advanced to the women's 54kg final at the 2026 Commonwealth Games with a dominant unanimous 5-0 victory over Zambia's Catherine Mwape in Glasgow today. The win guarantees India at least a silver medal, with Preeti now set to compete for gold. Preeti dominated the contest from the opening round, displaying sharp combinations and excellent footwork. She will face Canada's Scarlett Delgado in the final tomorrow. India have won 17 medals so far at the Commonwealth Games 2026, comprising three gold, nine silver and five bronze. <><><>

**RUPESH/ANI/1618**

**BHUVNESH:NAVNEET DP-I 31.07.2026**

**HYDERABAD CYBER CRIME META**

Hyderabad Cyber Crime Police have registered an FIR against Meta India Officials along with several social media account handlers. This action was taken following the viral spread of objectionable content against Prime Minister Narendra Modi on Facebook and Instagram. The police filed the case based on a complaint lodged by the BJP social media wing.
DCP Cyber Crime, Hyderabad, Aravind Babu has confirmed that the case has been registered on basis of complaint given by Social media wing of

BJP. He said the case is under investigation.The Telangana BJP demanded an immediate and exemplary legal action against those responsible for creating, disseminating and amplifying morphed, abusive and derogatory content targeting Prime Minister Narendra Modi during the CJP-led NEET paper leak agitation, asserting that freedom of speech can never become a license for organised abuse and character ssassination. Speaking to Akashvani here today in Hyderabad, BJP Chief spokesperson and Media in-charge N.V.Subhash said that they have formally approached the Hyderabad Cyber Crime Police seeking action under the relevant provisions of law against the perpetrators as well as those who allegedly enabled and monetised such objectionable content on digital platforms. Subash said, the Article 19(1)(a) guarantees every citizen the fundamental right to freedom of speech and expression. However, Article 19(2) equally empowers the State to impose reasonable restrictions in the interests of sovereignty, public order, decency and morality, he added. He said that India's youth deserve better than hatred served by algorithms. Social media platforms cannot become weapons of political radicalisation or safe havens for coordinated campaigns aimed at poisoning young minds and normalising abuse as acceptable public discourse, he stated. He made it clear that democracy permits disagreement-not digital lynching."META may own the platform, but it certainly does not own India's democratic values. No multinational corporation enjoys immunity from the laws of this country. If digital platforms fail to act responsibly despite being repeatedly alerted to objectionable content, they too must be held accountable in accordance with the law," he said.Subash made it clear that the Telangana BJP's decision to approach the police and seek judicial remedies is neither about suppressing dissent nor silencing criticism. It is about drawing a clear constitutional and moral distinction between criticism and calculated abuse.

**MSM/HYDERABAD/MAIL/1309**

**CABINET- PM-KISAN**

The Union Cabinet has given its approval to the continuation of the Pradhan Mantri Kisan Samman Nidhi (PM-KISAN) Scheme from 2026-27 to 2030-31. Addressing media, Information and Broadcasting Minister Ashwini Vaishanw said, a total financial outlay of 3.15 lakh crore rupees has been approved for this Scheme during the period of five years. Mr Vaishnaw said, the approval reiterates the Government's commitment that the

prosperity of farmers forms the foundation of the nation's prosperity. He said, through the PM-KISAN Scheme, timely and transparent income support is being provided to eligible farmer families through the Direct Benefit Transfer (DBT) system. Mr Vaishnaw informed  that more than 4.47 lakh crore rupees have been transferred directly into farmers' bank accounts through 23 installments so far. He said, the assistance provided under PM-KISAN has enabled farmers to make timely investments in seeds, fertilizers, irrigation, agricultural machinery and other agricultural requirements.

(**Byte- Ashwini Vaishnaw )**

**<><> Anupam/ Anand 1723**